ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.04.2024 సమయం: 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ పార్టీ ఈ సాయంత్రం తుక్కుగూడలో నిర్వహిస్తున్న జనజాతర సభలో ఆ పార్టీ పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేస్తారు.

2. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా రైతు దీక్షలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఈ దీక్షను దొంగ దీక్షగా అభివర్ణించింది.

3. పార్లమెంటు ఎన్నికల కోసం గమేనిఫెస్టో ప్రకటించడానికి ముందు , తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర మంత్రి , బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.

4. తెలంగాణ చత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన ఎన్కౌంటర్ లో నిషిద్ధ సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు నక్సలైట్లు మరణించారు.

**CONGRESS PUBLIC MEETING**

కాంగ్రెస్ పార్టీ ఈ సాయంత్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతోంది. జనజాతర పేరుతో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభ నుంచి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల ఆ పార్టీ మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేస్తారు. పార్లమెంట్ ఎన్నికల కోసం ఏఐసీసీ రూపొందించిన మ్యానిఫెస్టోలో 'పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారెంటీ' పేరుతో ఐదు రకాల ప్రధాన హామీలు ఇస్తున్నట్టు రాష్ట్ర పీసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వందరోజుల పాలన విజయాలతోపాటు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలపై సభలో పార్టీ

ప్రకటిస్తుందని తెలియజేసింది. తెలంగాణలో మార్పు వచ్చి ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని , దేశంలో మార్పు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ట్వీట్ చేశారు.

**PN, DESK**

**RAITHU DIKSHA-BRS**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ రోజు బీఆర్ఎస్ శ్రేణులు రైతుదీక్షలు చేపట్టారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రులు , మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు , నియోజకవర్గ ఇన్‌చార్జీలు , పార్టీ శ్రేణులు ఈ దీక్షల్లో పాల్గొన్నారు. సిరిసిల్లాలో నిర్వహించిన రైతు దీక్షలో బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా వరికి అదనంగా 500 రూపాయిల బోనస్ చెల్లించాలని, రైతులకు 2 లక్షల రుణ మాఫీ వెంటనే ఆయన డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జరిగిన రైతు దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... రైతుల సమస్యల్ని పట్టించుకోకుండా ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల సమస్యల్ని తెలియజేయడానికే రైతు దీక్షలు చేస్తున్నామని పేర్కొన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని ఆరోపించారు. చనిపోయిన రైతు కుటుంబాలకు 20 లక్షలు రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

DESK, PTC SIRICILLA, PTC SANGAREDDY

UTTAM KUMAR REDDY

కాగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ దీక్షను దొంగ దీక్షగా అభివర్ణించింది. ఈ ఉదయం పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో నీటుపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అహర్నిశలు పని చేస్తుందని , బీఆర్ఎస్ అదే పనిగా బురద జల్లడం పనిగా పెట్టుకుందని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి తెలం

గాణలో నీటి వ్య వస్థను నిర్వీర్యం చేశారని చెప్పారు. ఈ కరువు తాము  సృష్టించింది కాదని, గత ప్రభుత్వం తప్పిదాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

SDP

**KISHAN REDDY**

పార్లమెంటు ఎన్నికల కోసం మేనిఫెస్టో ప్రకటించడానికి ముందు , తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర మంత్రి , బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి  పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ,  తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలు మీద లేదని విమర్శించారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ డబుల్ డిజిట్ స్థానాలు గెలుస్తుందని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.  1980 ఏప్రిల్  6న అటల్ బిహారీ వాజ్ పేయి  , లాల్ కృష్ణ అద్వానీ గారి నేతృత్వంలో ఏర్పడిని బీజేపీ  , ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తొమ్మిదిన్నరేళ్లుగా ప్రతి కార్యకర్త సంతోషంగా  ,  ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ పిలుపు మేరకు తన పార్లమెంట్ పరిధిలో టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. సికింద్రాబాద్ బిజెపి కార్యకర్తలు తమ ఇంటి నుంచి తెచ్చిన టిఫిన్ ఆయన తిన్నారు.

DESK

నిర్మల్- బీజేపీ

బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మల్  పట్టణ  బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎందరో నాయకుల త్యాగాల ఫలితంగా బీజేపీ దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు.

పీటీసీ, నిర్మల్

**ELEPHANT**

ఛత్తీస్ఘడ్, మహారాష్ట్ర నుంచి దారి తప్పి వచ్చి అసిఫాబాద్ జిల్లాలో ఇద్దరు రైతులను చంపిన ఏనుగు ఈ ఉదయం ప్రాణహిత దాటి మహారాష్ట్రకు వెళ్లిందని ఆటవీశాఖ అధికారులు తెలియజేశారు. జిల్లెడ గుట్ట , అటవీ ప్రాంతంలో ఓ కుంటలో నీరు తాగి అక్కడి నుంచి మహారాష్ట్రలోని చిన్నవట్ర వైపు వెళ్లిందని , డ్రోన్ కెమెరాల ద్వారా అటవీ అధికారులు గుర్తించారు.

PTC, Manchiryal

## **TELANGANA – ENCOUNTER**:

తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన ఎన్కౌంటర్ లో నిషిద్ధ సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు నక్సలైట్లు మరణించారు. చత్తీస్గడ్ లోని బీజాపూర్ జిల్లా ములుగు సరిహద్దు అటవీ ప్రాంతంలో ఈ ఉదయం భద్రత దళాలతో ఎదురు కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలియజేశారు. తెలంగాణలో నక్సలైట్ వ్యతిరేక దళమైన గ్రేహౌండ్స్ సిబ్బంది అటవీ ప్రాంతంలో గాలింపు జరుపుతుండగా నక్సలైట్ల కదలికలను గమనించరు సమాచారం అందుకున్న సైన్యం ఈ గాలింపు జరుపుతున్నప్పుడు ఎదురు కాల్పులు జరగడంతో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. మృతుల్లో ఒకరు సంతోష్ అలియాస్ సాగర్ డివి సీఎం కమాండర్ అని తెలుస్తోంది. ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంకుశ పూర్ గ్రామానికి చెందిన వాడని పోలీస్ వర్గాలు తెలియచేశాయి.

SDP

**నేతన్నల మహాగర్జన**

నేతకార్మికులకు ప్రభుత్వం మెరుగైన ఉపాధి అందించాలని డిమాండ్ చేస్తూ... రాజన్న సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నేత కార్మికులు నేతన్నల మహాగర్జన

సభ నిర్వహిస్తున్నారు. వస్త్రపరిశ్రమకు చెందిన యజమానులు, కార్మికులు, అనుబంధ రంగాల ఐక్యవేదికల సభ్యులు ఈ సభలో పాల్గొంటున్నారు. సబ్సిడీలు కొనసాగించడంతో పాటు , తమను ఆదుకోవడానికి పథకాలు అమలు చేయాలని కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పీటీసీ, సిరిసిల్లా.

**HEATWAVE:**
రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వడగాడ్పులు వీస్తున్నాయి. ఈ గాలులు ఇవి రేపటి వరకు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు రెండు , మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలియజేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకుపైగా నమోదవుతున్న నేపథ్యంలో... ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు ప్రజలు బయట తిరగొద్దని సూచించింది. ఒకేవేళ బయటకు వెళ్లాల్సి వస్తే... తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో ఈ రోజు వడగాలులు తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. కాగా , ఎల్లుండి నుంచి ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది.

PN

NALGONDA WATER

నల్లగొండ జిల్లాలో స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేందుకు గ్రామీణ నీటి సరఫరా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. పైపు లైన్ల లీకేజీలు, ట్యాంకుల అపరిశుభ్రతతో అక్కడక్కడ తాగు నీరు కలుషితమవుతుందనే ఫిర్యాదులు వస్తుండటంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు 1,740 క్లోరోస్కోప్ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేసింది.

PTC, NALGONDA

**LIC**

మార్చి 30 , 31 తేదీలు సెలవుదినాలైనా... ఆర్థిక సంవత్సరం ముగింపుతో పాలసీదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండు రోజులు చేశామని , దీనికి విశేష స్పందనను లభించిందని ఎల్.ఐ.సీ జోనల్ మేనేజర్ ఎల్.కే శ్యాంసుందర్ తెలిపారు. ఈ రెండు సెలవు దినాల్లో పాలసీదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యవంతమైన మార్పులతో పాలసీదారుల సేవలందిస్తామని ఆయన పేర్కొన్నారు.

**-SDP**

**MID MANEERU**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో ఉన్న మిడ్ మానేరు నుంచి నీటి విడుదల చేశారు. ప్రాజెక్టు రివర్ స్లూయిస్ ద్వారా ఎల్ఎండీకి 300 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 7.59 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు.

PTC, Siricilla

**VOTE WARANGAL**

ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు విస్తృతంగా వివరించాల్సిన అవసరం వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో స్వీప్ 2024 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యావంతులు అధికంగా ఉన్న పట్టణ ప్రాంతాలలో పోలింగ్ శాతం తక్కువ ఉండటం విచారకరమని , పోలింగ్ శాతం పెంచేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

పీటీసీ, వరంగల్.

కంటోన్మెంట్

కంటోన్మెంట్‌లో ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి శ్రీ గణేష్‌ను పోటీ చేస్తారని ఆ పార్టీ ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రెండు నెలల క్రితం ఆమె రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అక్కడ ఉపఎన్నికల అనివార్యమైంది.

తారక రామారావు

కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పార్టీ మారితే సాధారణంగా సభ్యత్వం రద్దు అనే హామీని పేర్కొనడం స్వాగతించదగినదని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. హామీ ఇచ్చిన దానికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానాలు ఉంటున్నాయన్నారు. ఒకవైపు తన మేనిఫెస్టోలో ఇతర పార్టీల నుంచి చేర్చుకోమంటూనే తెలంగాణలో కారు గుర్తుపై గెలిచిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకి ఎంపీ టికెట్ ఇచ్చిందన్నారు. మరొక **బీఆర్ఎస్** పార్టీ ఎమ్మెల్యేను రాజీనామా చేయకుండానే తన పార్టీలో కలుపుకుందన్నారు. రాహుల్ గాంధీకి తమ హామీలపైన నిబద్ధత ఉంటే ఈ అంశం పైన మాట్లాడాలన్నారు.

పిఎన్